


# పల్లెల విధ్వంసం- పడకేసిన పారిశుధ్యం!

- కాంగ్రెస్ 1000 రోజుల పాలన అంతా మోసమే
- ముఖ్యమంత్రి తీరు మారకపోతే అడుగడుగునా అడ్డుకుంటాం
- మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ - సెప్టెంబర్ 6 (సత్యనిష్ఠ)** అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో"పల్లెల విధ్వంసం పడకేసిన పారిశుధ్యం"అనే అంశంపై గ్రామ స్థాయిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమా నికి కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో ఏదో ఉద్ధ రిస్తామని చెప్పి మాయ మాటల తో అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారు. తన కుర్చీ కాపాడు కోవడానికి ఢిల్లీ పెద్దలకు మూటలు పంపు తున్నారే తప్ప, ప్రజల బాగోగులు పట్టించు కోవడం లేదనీ కేసీఆర్ ఇచ్చిన రూ.2,000 పెన్షన్ ను రూ.4,000 చేస్తామని, రైతులకు, కౌలు రైతులకు మూడు పంటలకు రూ.15,000 ఇస్తామని, ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు ఆ మాటలను అట కెక్కించారు. కేసీఆర్ ప్రభుత్వంలో 'పల్లె ప్రగతి'తో పల్లెలు ఎంతో పరిశుభ్రంగా మారాయి. మురికి కాలువల శు భ్రత, దోమల నివారణ మందుల పిచికారీ క్రమం తప్ప కుండా జరిగేది. కానీ నేడు పారిశు ధ్యం పూర్తిగా పడకేసి, గ్రామాలు మురికి కూపాలుగా, రోగాల నిలయాలుగా మారాయనీ కేసీఆర్ కొత్తగా ఏర్పాటు చేసిన 12,750 గ్రామ పంచాయతీల్లో పల్లెలను శుభ్రం చేస్తున్న పారిశు ధ్య సిబ్బందికి నేడు కనీసం జీతాలు కూడా ఇవ్వలేని దర్దమ్మ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందనీ, గ్రామాల్లో ప్రజలు చని పోతే దహన సంస్కారా లకు ఇబ్బంది పడ కూడదని కేసీఆర్ ప్రతి ఊరిలో వైకుంఠ ధామాలు నిర్మిస్తే, వాటిని రేవంత్ రెడ్డి చులకన చేస్తూ మాట్లాడటం ఆయన అవి వేకానికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో కరెంటు లేదు, నీళ్లు లేవు, సరైన వైద్య సదుపాయాలు లేవు. ఇక గురుకులాల్లో చదువు కునే పేద విద్యార్థులకు కనీసం నాణ్య మైన భోజనం పెట్టలేక, పురుగుల అన్నం పెడుతూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ మండిపడ్డారు. పరిపాలన చేతకాక, తన అసమ ర్థతను కప్పి పుచ్చు కోవడానికి రేవంత్ రెడ్డి అవాకులు, చవాకులు పేలుతున్నారు. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ ని పట్టుకొని ఒక సైకోలా ఆయన వాడుతున్న భాషను ప్రజలు ఛీత్కరించు కుంటున్నారు. ఆడా, మగా, పెద్దలు అనే విచక్షణ లేకుండా ముఖ్యమంత్రి మాట్లాడు తున్న తీరు దుర్మార్గం.'రేవంత్ రెడ్డి కి ఏమాత్రం మానవత్వం ఉన్నా, నోరు అదుపులో పెట్టుకుని పరిపాలనపై దృష్టి సారించాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించి, పల్లెల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. లేని పక్షంలో, బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదు. ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రతిఘటిస్తాం, అడుగడుగునా ఈ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తాం" అని బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.



# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి




# నీటిని విడుదల చేపిస్తా, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి



- నీటిని విడుదల చేపించాలని కోరిన మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

**కోదాడ - సెప్టెంబర్ 6( సత్యనిష్ఠ)** నడిగూడెం సాగర్ కాలువ ఎల్ 34 లిఫ్టు ద్వారా నీటిని విడుదల చేసి నడిగూడెం బస్టాండ్ చెరువుకు సారంగయ్య చెరువుల ను రెండు చెరువులను నింపాలని లిఫ్ట్ ఆపరేటర్ లేనందున నీటి విడుదలకు ఇబ్బంది ఉన్నదని సమస్య ను మార్కెట్ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టి కి తీసు కెళ్లడం తో వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడతానని సంబంధిత అధికారులను కలవమని ఎమ్మెల్యే చెప్పడంతో నీటిపారుదల శాఖ జిల్లా అధికారి రాంప్రసాద్ ను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కలిశారు. అనంతరం ఆపరేటర్ లే నందున, నీటి విడుదల చేయక పోవడం తో చెరువులు పూర్తిగా ఎండి పోయి గ్రామాల్లో త్రాగు నీటికి, నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడతారని అవసర మైతే ఆపరేటర్ కు అయ్యే ఖర్చులు ఇస్తామని చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ డి ఈ కి తెలిపారు. వెంటనే డి ఈ నీటిని విడుదల చేపిస్తా మన్నారు చైర్ పర్సన్ వెంట స్థానిక ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు వార్డ్ మెంబర్ లు దున్న శ్రీకాంత్, షేక్ నజియా, రియాజ్, నాయకులు గుండు శ్రీను, కాసాని శివలింగం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లపు గోపాల్, రాము నాయక్ తదితరులు ఉన్నారు.

## షేక్ లతీఫ్ కుటుంబ సభ్యుల పరామర్శించిన మేకల నాగరాజు



**కోదాడ - సెప్టెంబర్ 6 (సత్యనిష్ఠ)** నడిగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బీజేపీ మాజీ మండల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు షేక్ లతీఫ్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసు కున్న సూర్యాపేట జిల్లా బీజేపీ ఓబీసీ కార్యదర్శి మేకల నాగరాజు శ్రీరంగాపురం గ్రామానికి వెళ్లి లతీఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా లతీఫ్ కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. లతీఫ్ మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యుల కు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని మేకల నాగరాజు కోరారు.

# డాక్టర్ కే మల్లికార్జున్‌కు శిక్ష రత్న అవార్డు

**నల్లగొండ-సెప్టెంబర్ 6( సత్య నిష్ఠ ):** నల్గొండ ప్రభుత్వ డిగ్రీ మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ అధ్యాపకుడు డాక్టర్ కె మల్లికార్జున్ కు శిక్ష రత్న అవార్డు రావడం జరిగింది. హైదరాబాదులోని రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కన్హ మెడిటేషన్ సెంటర్ నందు హరి యూనివర్సిటీ లో తనకు అవార్డు అందజేయడం జరిగింది . ఉపాధ్యాయ వృత్తిలో తను చేసిన సేవకు తెలంగాణ హైయెర్ ఎడ్యుకేషన్ చైర్మన్ శ్రీ వి బాలకృష్ణారెడ్డి, హరి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ కె మల్లికార్జున్ అవార్డు అందజేయడం జరిగింది తనకు ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అవార్డు వల్ల తన యొక్క బాధ్యత ఇంకా పెరిగిందని అవార్డు అందుకున్న డాక్టర్ మల్లికార్జున్ తెలియజేశాడు. తనకు అవార్డు రావడం కాలేజీకి ఎంతో గర్వకారణం అని



కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాసరాజు గారు మరియు ఇంగ్లీష్ విభాగ అధిపతి ఈ రామ్ రెడ్డి గారు మరియు లైబ్రేరియన్ శ్రీ రాజారామ్ గారు మరియు ఇతర అధ్యాపక బృందం డాక్టర్ శ్రీ మల్లికార్జున అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్ కళాశాల ప్రిన్సిపల్ కు తోటి అధ్యాపకులకు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చలో హైదరాబాద్‌ను విజయ వంతం చేయాలి



**కోదాడ - సెప్టెంబర్ 6 (సత్యనిష్ట)** ఉద్యోగుల హక్కుల సాధనకు చలో హైదరాబాద్ టీఎన్జీవోస్ భవన్‌లో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించ నున్న ఉద్యోగుల హక్కుల సాధన సభను పురస్కరించుకుని కోదాడలోని టీఎన్జీవోస్ భవనంలో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను టీ జి ఈ జేఏసీ చైర్మన్ దున్న శ్యామ్, సెక్రటరీ జనరల్ భూపాల్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మరియు పెన్షనర్లు అందరూ ఐక్యంగా తరలి వచ్చి హైదరాబాద్‌లో జరిగే హక్కుల సాధన సభను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన కోదాడ యూనిట్ టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయ ప్రదం చేసేందుకు కోదాడ యూనిట్ నేతలు తమ వంతు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాది పడగ సైదులు, బాలు, రాంబాబు, అశోక్ కుమార్, టీఎన్జీవో కోదాడ ప్రెసిడెంట్ గడ్డం చిరంజీవి, జనరల్ సెక్రటరీ పొలంపల్లి వెంకట నగేష్, ట్రెజరరీ మట్టపల్లి మహేష్, చిత్తలూరి పద్మ, గంటే పొంగు విక్రమ్, పులి శ్రీనివాస్, ఉమాశ్రీ సాయిరాం రెడ్డి, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో బీసీల అభివృద్ధిపై చర్చ జరగాలి

- **బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుకు కృషి చేయాలి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



నల్గొండ - సెప్టెంబర్ 6 (సత్య నిష్ట)
రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బీసీల అభివృద్ధి కోసం రేపటి నుంచి జరిగే వర్షాకాల సమావేశాల్లో బీసీల అభివృద్ధిపై చర్చ జరగాలని బీసీ చేసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం 20 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటిని విడుదల చేసి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం అనేది కేవలం ప్రకటనలకు పరిమితమైతుంది కానీ ఆచరణలో మాత్రం చూపించడం లేదన్నారు. నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# కనీస వేతన సలహా బోర్డు నుంచి సీఐటీయూను మినహాయించడం దుర్మార్గం



- **సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**
- **మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల వైఖరికి నిదర్శనం**
- **రేపు (సెప్టెంబర్ 7 న) రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేయాలని పిలుపు**
- **సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

**నల్లగొండ-సెప్టెంబర్ 6 (సత్య నిష్ఠ )**
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు మరో నిదర్శనం కేంద్ర కనీస వేతన సలహా బోర్డు పునర్వ్యవస్థీకరణలో ప్రధాన కేంద్ర కార్మిక సంఘాలైన సీఐటీయూ , ఏఐటీయూసీ లకు ప్రాతినిధ్యం నిరాకరించడాన్ని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. గత రెండు రోజులుగా యాదగిరిగుట్ట పట్టణంలో జరుగుతున్న సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాల రెండో రెండవ రోజు సమావేశం అనంతరం కనీస వేతన సలహాామ బోర్డు నుంచి సిఐటియు మినహాయించిన కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా యాదగిరిగుట్ట పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్ లు మాట్లాడుతూ వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు, యాదగిరిగుట్ట లో జరుగుతున్న రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ రమ బలపర్చారు. దీన్ని వ్యతిరేకిస్తూ రేపు (సెప్టెంబర్ 7 న) రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యాదగిరిగుట్ట లో నిరసన వ్యక్తం చేశారు కార్మికుల కనీస వేతనాలు, జీవన ప్రమాణాలు, ఉపాధి పరిస్థితులకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశంపై నిర్ణయాలు తీసుకునే కనీస వేతన సలహా బోర్డులో సీఐటీయూ , ఏఐటీయూసీ , వంటి దేశంలోని ప్రధాన కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం పూర్తిగా అప్రజాస్వామికం, కక్షపూరితమైన చర్య అని విమర్శించింది. 2026 జూలై 21న కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించిన కేంద్ర కనీస వేతన సలహా బోర్డు, వాస్తవానికి కార్మికుల ప్రయోజనాలను కాపాడాల్సిన త్రైపాక్షిక వేదికగా ఉండాలి. అయితే ప్రధాన కార్మిక సంఘాలను పక్కన పెట్టి, తనకు అనుకూలమైన వారితో బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా కార్మికుల వేతనాలను అణచివేయడానికి, యజమానులకు అనుకూలమైన విధానాలను చట్టబద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కార్పొరేట్ సంస్థలకు “ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్” పేరుతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ, కార్మికులకు మాత్రం “ఈజ్ ఆఫ్ ఎక్స్‌ప్లాయిటేషన్” పరిస్థితులను మోదీ ప్రభుత్వం సృష్టిస్తోంది. కార్మిక కోడ్‌ల పేరుతో కార్మికుల హక్కులను హరించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు కనీస వేతనాల నిర్ణయ ప్రక్రియలో కూడా కార్మిక సంఘాల గొంతును నొక్కివేయడానికి ప్రయత్నిస్తోంది. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన ధరలు, విద్యుత్ చార్జీలు, వైద్యం, విద్య, ఇల్లు, రవాణా ఖర్చులు నిరంతరం పెరుగుతున్నప్పటికీ, కార్మికుల నిజమైన ఆదాయాలు మాత్రం పడిపోతున్నాయి. మరోవైపు కార్పొరేట్ సంస్థలకు భారీ రాయితీలు, పన్ను మినహాయింపులు, ప్రజా ఆస్తుల అప్పగింతలు కొనసాగుతున్నాయి. కార్మికుల కనీస వేతనాల నిర్ణయంలో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌లో ఏకాభిప్రాయంతో వచ్చిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి. కార్మిక కుటుంబం గౌరవప్రదంగా జీవించేందుకు అవసరమైన వేతనం లభించేలా కనీస వేతనాలను శాస్త్రీయంగా నిర్ణయించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించాలి. కానీ మోదీ ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చించి పరిష్కారం కనుగొనే బదులు, కార్మిక సంఘాల ప్రాతినిధ్యాన్ని తొలగించి ఏకపక్ష నిర్ణయాలకు మార్గం సుగమం చేస్తోంది. సీఐటీయూ ను కనీస వేతన సలహా బోర్డు నుంచి తప్పించడం ద్వారా దేశంలోని కోట్లాది కార్మికుల సమస్యలను, వారి హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని అణచివేయలేరని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాటం బోర్డుల్లోని ప్రాతినిధ్యంతో ప్రారంభమైందీ కాదు, ప్రాతినిధ్యం లేకపోవడంతో ఆగేదీ కాదు. కర్మాగారాల్లో, నిర్మాణ రంగంలో, రవాణా రంగంలో, అసంఘటిత రంగంలో, స్కీమ్ వర్కర్లలో, గిగ్--ప్లాట్‌ఫామ్ కార్మికుల్లో, ప్రభుత్వ--ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కోట్లాది కార్మికులతో కలిసి సీఐటీయూ నిరంతరం పోరాడుతుంది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ కక్షపూరిత వైఖరిని తెలంగాణలోని కార్మికవర్గం, అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, అసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా ఖండించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తోంది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ వీరయ్య, జె మల్లికార్జున్, భూపాల్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వీరారెడ్డి, రమ, శ్రీకాంత్, జె వెంకటేష్, వి ఎస్ రావు, వంగూరి రాములు, ఈశ్వర్ రావు, కూరపాటి రమేష్,కళ్యాణం వెంకటేశ్వర్లు , రాష్ట్ర నాయకులు , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం,నాయకులు దాసరి పాండు, సుబ్బారు సత్యనారాయణ, తుర్కపల్లి సురేందర్, గొరిగే సోములు,సి హెచ్ రమేష్, పొట్ట యాదమ్మ,యస్ కె షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయండి

ఎం. డేవిడ్ కుమార్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి

**నల్గొండ - సెప్టెంబర్ 6 ( మనం న్యూస్ )**

రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 8, 9 తేదీలలో మంచిర్యాలలో జరగనున్న ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ వద్ద ఎం. డేవిడ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలకమైనదైనా, రైతులు మరియు వ్యవసాయ కార్మికుల జీవితాల్లో మాత్రం సంక్షోభం కొనసాగుతోందన్నారు. వ్యవసాయ ఉత్పత్తికి అవసరమైన ఖర్చులు పెరుగుతున్న పరిస్థితుల్లో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సౌకర్యాలు, పంటల భద్రత వంటి అంశాలు కీలకంగా మారాయని తెలిపారు. వ్యవసాయ కార్మికుల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర ఉపాధి లేకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, కూలి రేట్లపై అసమానతలు, సామాజిక--ఆర్థిక ఇబ్బందులు వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. రైతు సమస్య, వ్యవసాయ కార్మికుడి సమస్య పరస్పరం విడదీయరానివని, వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే రైతు--కూలీ వర్గాల ప్రయోజనాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. రైతు పంట పండిస్తే వ్యవసాయ కార్మికుడు శ్రమిస్తాడు.. ఈ రెండు వర్గాల శ్రమపైనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. అందువల్ల రైతులు, వ్యవసాయ కార్మికుల




సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో చర్చించే అంశాలుగా కాకుండా, నిరంతర ప్రజా ఉద్యమాల ద్వారా పరిష్కరించాల్సిన సమస్యలుగా చూడాలని డేవిడ్ కుమార్ అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయానికి అవసరమైన వనరుల అందుబాటు, సాగునీరు, విద్యుత్, పంటల మార్కెటింగ్, భూమి సమస్యలు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి, తగిన కూలి, సామాజిక భద్రత వంటి సమస్యలపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతు--కూలీలను సంఘటితం చేసి పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మంచిర్యాలలో జరగనున్న ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు. మహాసభల్లో రాష్ట్రంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించి, వాటిపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, రైతు--కూలీలను పెద్ద ఎత్తున సంఘటితం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలను నిర్మించడం వంటి అంశాలపై మహాసభలు దిశానిర్దేశం చేయనున్నాయని తెలిపారు. రైతు--కూలీ వర్గాలపై ప్రభావం చూపుతున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కుల కోసం పోరాటాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు ఏఐకేఎంఎస్ మహాసభలకు మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, ఉపాధ్యక్షులు గజ్జి రవి, కోశాధికారి పుట్ట సత్తయ్య, పీ ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పార్వతమ్మ, ఎల్లమ్మ, సుజాత, ప్రమీల, యశోద, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ పొత్తు వ్యూహం!

- **వరంగల్ - నల్లగొండ - ఖమ్మంలో భిక్షంగౌడ్‌కు మద్దతుపై చర్చలు**
- **హైదరాబాద్-రంగారెడ్డి--మహబూబ్నగర్లో మద్దతు ఇచ్చే పార్టీ అభ్యర్థికి అండ**
- **గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు త్వరలో శ్రీకారం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 ( సత్య నిష్ఠ ):** వరంగల్, నల్లగొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థిగా భిక్షంగౌడ్ను ఇప్పటికే ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు ఓ రాజకీయ పార్టీ మద్దతు ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అదే సమయంలో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం కూడా ఖాళీ కానున్న నేపథ్యంలో అక్కడ పీఆర్టీయూ తరపున అభ్యర్థిని బరిలో దింపే ఆలోచన లేదని సంఘం వర్గాలు చెబుతున్నాయి. దీంతో వరంగల్ నల్లగొండ - ఖమ్మం నియోజకవర్గంలో పీఆర్టీయూ అభ్యర్థికి మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీకి.. హైదరాబాద్ --రంగారెడ్డి - మహబూబ్నగర్ నియోజకవర్గంలో పీఆర్టీయూ మద్దతు ఇచ్చేలా పరస్పర అవగాహన



కుదుర్చుకునే అవకాశాలపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. పీఆర్టీయూకు మద్దతు ఇచ్చే పార్టీ అభ్యర్థికి ఈ మూడు జిల్లాల నియోజకవర్గంలో సంఘం మద్దతు ప్రకటించే అవకాశం ఉందని భిక్షంగౌడ్ అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఇప్పట్లో లేకపోవడంతో గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని పీఆర్టీయూ నిర్ణయించుకున్నట్లు భిక్షంగౌడ్ తెలిపారు. ఈ నెలాఖరు నుంచే గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని, దీనిపై దృష్టి సారించి ఎన్నికల కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు.

**భిక్షంగౌడ్కు పెరుగుతున్న మద్దతు**

వరంగల్, నల్లగొండ, ఖమ్మం నియోజకవర్గంలో పీఆర్టీయూ గ్రాడ్యుయేట్ అభ్యర్థి భిక్షంగౌడ్కు వివిధ వర్గాల నుంచి మద్దతు పెరుగుతున్నట్లు సంఘం వర్గాలు చెబుతున్నాయి. మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి ఇందుకు కారణమని పేర్కొంటున్నాయి. ఇదే నియోజకవర్గం నుంచి గతంలో పీఆర్టీయూ తరపున శ్రీపాల్రెడ్డి ఎలాంటి రాజకీయ పార్టీ మద్దతు లేకుండానే భారీ విజయం సాధించడం సంఘం బలాన్ని చాటిందని నాయకులు గుర్తుచేస్తున్నారు. ఈ బలాన్ని ఆధారంగా చేసుకుని ఒక రాజకీయ పార్టీతో అవగాహన కుదుర్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్లు ఇప్పటివరకు ఆయా గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించకపోవడం కూడా పీఆర్టీయూ - రాజకీయ పార్టీ మధ్య మద్దతు చర్చలకు కారణమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.